# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 63 | వరంగల్ | మంగళవారం, 18 నవంబర్ 2025 | పేజీలు : 03




## భూ, రైతు చట్టాలపై అవగాహన
# అవసరం

- భూమి హక్కు పరీక్షలు చేయించుకోవాలి
- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్

భూ చట్టాలపై రైతులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ రైతులకు సూచించారు. సాగుయాత్రలో భాగంగా సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు, పాలకుర్తి రైతు వేదికలలో వ్యవసాయ శాఖ సౌజన్యంతో లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. - పాలకుర్తి వాణి, పాలకుర్తి

2

## పనులు పెండింగ్ లేకుండా చూడాలి

- ధాన్యం కొనుగోళ్లలో నిరంతర పర్యవేక్షణ
- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

2 లో





## మిర్యాలగూడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

3 లో

## తొర్రూరులో లక్ష దీపోత్సవం

- హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

3 లో







# భూ, రైతు చట్టాలపై అవగాహన అవసరం

- **భూమి హక్కు పరీక్షలు చేయించుకోవాలి**
- **రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భూ చట్టాలపై రైతులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ రైతులకు సూచించారు. సాగుయాత్రలో భాగంగా సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు, పాలకుర్తి రైతు వేదికలలో వ్యవసాయ శాఖ సౌజన్యంతో లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న, పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, రైతు కమిషన్ అధికారి మహేష్ లతో కలిసి భూమి సునీల్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది భూపరీక్షలు చేపట్టే తరహాలో భూమి తన పేరున ఉందా లేదా అనే భూమి హక్కు పరీక్షలను రైతులు చేయించుకోవాలని సూచించారు. భూ చట్టాలన్నీ రైతులకు చుట్టాలుగా చేయడమే లక్ష్యమన్నారు. భూమి సమస్యలను పరిష్కరించుకోవడం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలతో పంట నష్టం జరిగితే రైతు చట్టాలను ఆశ్రయించాలని తెలిపారు. సాగునీటి సమస్య పరిష్కారం, బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకోవడం, పంటల భీమా చేయించుకోవడం, బూచట్టాల్లో భాగమేనని తెలిపారు. మార్కెట్ సమస్యలను పరిష్కరించుకునేందుకు భూ చట్టాలు దోహదపడతాయని తెలిపారు. నకిలీ విత్తనాలతో పంటలు దిగుబడి తగ్గడం, విత్తనాలు మొలకెత్తకపవడంతో రాస్తారోకోలు, ధర్నాలు చేయకుండా రైతులు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. చెరువులను, కుంటలను ఆక్రమించుకుంటే భూ చట్టాల ద్వారా ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రైతులకు భూ చట్టాలే కీలకమని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వెయ్యి గ్రామాల్లో సాగుయాత్రను నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ఖమ్మం, నల్లగొండ, మెదక్ జిల్లాలలో సాగుయాత్రను పూర్తి చేశామని ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగుయాత్రను ప్రారంభించామని అన్నారు. డిసెంబర్ 10 నాటికి సాగుయాత్రను హైదరాబాదులో ముగిస్తున్నామని అన్నారు. అనంతరం భూమి సునీల్ ను ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, మండల వ్యవసాయ అధికారి సింగారపు కరుణాకర్ లతోపాటు ఏఈవోలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లిప్స్ సంస్థ ప్రతినిధులు, న్యాయవాదులు జీవన్, అభిలాష్, మల్లేష్, ప్రవీణ్, రవి, సందీప్, ఏఈఓ జాటో రాధిక, సువర్ణ తోపాటు రైతులు పాల్గొన్నారు.



# రాజేందర్, మౌనిక రిసెప్షన్‌లో మంత్రి సురేఖ

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలోని భూక్య కమలమ్మ హరిసింగ్ నాయక్ కుమారుడు రాజేందర్ కోడలు మౌనిక పెళ్లి రిసెప్షన్ కు మంత్రి కొండా సురేఖ హాజరై సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టు వస్త్రాలు అందజేశారు. రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, టీవీ5 యాంకర్ రేచల్ (రజిత), లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్, మంత్రి సురేఖ గన్మెన్ జ్యోతి సునీల్ నాయక్, చుక్కి బాయి చౌక్లా నాయక్, భూక్య సునీత మోహన్ నాయక్, బిల్డర్ రాధా రాజు నాయక్, వెంకన్న నాయక్, వినోద్, కోర్ర విమల జట్ మాల్, ప్రమోద్, కేతావత్ సందీప్ కుమార్, లావుడియా శ్రీను నాయక్, మాలోత్ పులి రాజు, నాయక్, రాందాస్, రమేష్ నాయక్, రాజేందర్, నగేష్, లోకేష్, సుమన్, జగ్ మల్, సత్తయ్య, రాజు, సుమన్, రమేష్ పాల్గొన్నారు.



# సోమన్నను దర్శించుకున్న ఝాన్సీ రెడ్డి

**ఆలయంలో ప్రత్యేక పూజలు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకుని జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయానికి చేరుకున్న ఝాన్సి రాజేందర్ రెడ్డికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి, ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర నెలలో చేసే పూజలు ప్రతి ఇంటికి శాంతి, అభివృద్ధి, సౌభాగ్యాలను తీసుకువస్తాయని పేర్కొన్నారు. స్థానికులు దేవాలయ అభివృద్ధి సంబంధిత అంశాలను వారి దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆలయాన్ని సందర్శించారని తెలిపారు. ఆలయాన్ని పరిశీలించి సాధ్యమైనంత



త్వరగా చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏ ఎఫ్ సి చైర్మన్ లవుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యన్నారాయణ, పట్టణ అధ్యక్షులు నాగన్న, వీరమనేని యాకాంతరావు, చిలువేరి కృష్ణమూర్తి, పులి గణేష్ గౌడ్, ఆకుల నాగరాజు, పన్నీర్ వెంకన్న,స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.



# పనులు పెండింగ్ లేకుండా చూడాలి

- **ధాన్యం కొనుగోళ్ళలో నిరంతర పర్యవేక్షణ**
- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**పాలకుర్తి వాణి, జనగామ :** సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరించి, అర్జీ పెట్టుకున్న వారికి



తగు సమాచారం అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, మండల స్పెషల్ అధికారులు నిరంతరం విజిట్ చేస్తూ.. పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమనికి 39 దరఖాస్తులు రాగ... అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణం నందు స్వర్ణ కళా మందిర్ ప్రక్కన గల తన స్థలాన్ని కొందరు కూరగాయల వ్యాపారులు దౌర్జన్యంగా ఆక్రమించి కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నారని.. కబ్జా చేసిన స్థలాన్ని ఖాళీ చేయించాలని శ్రీహరి అనే వ్యక్తి కోరారు. రాజీవ్ నగర్ కాలని లో నివాసం ఉంటున్న మోతే సంధ్య.. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగరలని దరఖాస్తు చేసుకుంది. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీ వో లు, కలెక్టరెట్ ఏవో, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

## మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**పాలకుర్తి వాణి, మిర్యాలగూడ :** మిర్యాలగూడ నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టులో ఎక్కడా సమస్యలు లేకుండా నీరిస్తామని, అలాగే మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని మంత్రులు తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్ చిట్యాల రోడ్డు 7600 కోట్లతో చేపట్టనున్నామన్నారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి తదితరులు మంత్రుల వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గార్లు హెలిప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాలలో అదనపు ఎస్పి రమేష్ డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీనివాస్ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు కోసం 25 లక్షల రూపాయల చెక్కును మంత్రులకు అందజేశారు.

# ఆలయాల అభివృద్ధికి దృష్టి : మంత్రి సురేఖ



**పాలకుర్తి వాణి, హైదరాబాద్** : తెలంగాణ ప్రాంతంలోని పుణ్యక్షేత్రంలో ఒకటైన జనగాం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి అంశాలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దేవాలయాల పునరుద్ధరణ, సౌకర్యాల విస్తరణ, బడ్జెట్ కేటాయింపు వంటి కీలక విషయాలపై వారు మంత్రికి నివేదికను సమర్పించారు. పాలకుర్తి నియోజవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సురేఖ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# బకాయిలు చెల్లించకుంటే ఆస్తులు జప్తు

### స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న




**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనగామ జిల్లా పాలకుర్తిలో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి బకాయి ఉన్న టెండర్ దారులు వెంటనే బకాయిలు చెల్లించకుంటే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం బకాయి ఉన్న టెండర్ దారుల ఆస్తులు జప్తు చేస్తామని స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న హెచ్చరించారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలయానికి బకాయి ఉన్న టెండర్దారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 2008 నుండి టెండర్ల బకాయిదారులు ఆలయానికి డబ్బులు చెల్లించడం లేదని, బకాయిదారులు పది రోజుల్లోగా డబ్బులు చెల్లించాలని, లేకుంటే ఆర్ఆర్ యాక్ట్ (రెవెన్యూ రికవరీ యాక్ట్) ద్వారా బకాయి టెండర్ దారుల ఆస్తులను జప్తు చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను నిలుపుదల చేస్తామని తెలిపారు. ఈనెల 25న మరోసారి బకాయి టెండర్ దారులతో సమావేశం నిర్వహిస్తామని ఆర్డీవో తెలిపారు. టెండర్ బాకాదారులు డబ్బులు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆర్డీవో కోరారు. సమావేశంలో తాసిల్దార్ శ్రీధర్, ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, టెండర్ బకాయి దారులు పాల్గొన్నారు.



# తొర్రూరులో లక్ష దీపోత్సవం



**పాలకుర్తి వాణి, తొర్రూరు:** మహబూబాబాద్ జిల్లా తోరూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాసం లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ధార్మిక రీతిలో ఘనంగా నిర్వహించగా.. వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు ఝాన్సీ రెడ్డిని సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# బాలాజీ నగర్ లో కార్తీక సందడి



**పాలకుర్తి వాణి, జనగామ :** కార్తీక మాసం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కార్తీకమాసం 26వ రోజు సందర్భంగా కన్న పరశురాములు సత్తెమ్మ, దూడల రమేష్ శోభారాణి దంపతులచే ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. నమః పార్వతీ పతయే హర హర మహాదేవ శంభో శంకర శివోహం.... అంటూ ఆధ్యాత్మిక శోభతో భక్తులు కార్తిక దీపాలు వెలిగించి కైలాస వాసుడు పరమశివుని యొక్క నామస్మరణం చేశారు.కార్తీకమాసం పరమేశ్వరుని ప్రతిరోజు విశేషమైన అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల భక్తులకు స్వామివారి కృపా కటాక్షాలు ఆశిస్సులు లభిస్తాయని నమ్మకం. దీపోత్సవం అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు వెలిగించిన కార్తీక దీపాలు ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విష్ణు హరిహరల పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి పద్మావతి, దోసపాటి శ్రీలక్ష్మి, మాదారపు కల్పన, నవ్య, దూడల నిషిత,బండోజు సరళ, గూడేల్లి సంధ్య, గట్టు విజయ, విమల,కేమెడీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక




**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** కల్లుగీత కార్మిక సంఘం పాలకుర్తి మండల 4వ మహాసభ ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని గౌడ భవన్లో నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య హాజరయ్యారు. కల్లుగీత కార్మిక సంఘం పాలకుర్తి మండల నూతన కమిటీ 18 మందితో ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా కమ్మగాని నాగన్న, అధ్యక్షులుగా కమ్మగాని పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల పల్లి మాదారు, ఉపాధ్యక్షులుగా గిలకత్తుల సుధాకర్, ఆవుల నాగేష్, బత్తిని శ్రీనివాస, పులి అశోక్, కారుపోతుల వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా గూడ రవీందర్, ధూపటి నరేందర్, పొన్నం సోమయ్య, కమిటీ సభ్యులుగా గిరగాని నరసయ్య, ఆవుల శ్రీహర, బత్తిని సోమల్లు, కల్లెం నరసింహులు, పులి భాస్కర్ తదితరులు ఎన్నికయ్యారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341